# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 24-06-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్- 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు.**
2. **వికసిత్ భారత్ లక్ష్యసాధన దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.**
3. **రాష్ట్రంలో మౌలిక సదుపాయాల వృద్ధితో పాటు సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించిందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.**
4. **ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో మూడేళ్లలో వికసిత్ ఆంధ్ర లక్ష్యాలు సాధిస్తామని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి వెల్లడించారు.**

==========================

కూటమి ప్రభుత్వంలో స్వర్ణాంధ్ర విజన్- 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. అమరావతిలో "సుపరిపాలనలో తొలి అడుగు" పేరిట ఏడాది పాలనపై నిన్న సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... అంచనాలకంటే ఎక్కువ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలో అమలు చేశామని అన్నారు. సుపరిపాలన అందించేందుకు అధికారులు సమిష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి పిలుపునిస్తూ...

..వాయిస్ .. 37 సెకన్లు

---------------------------

కూటమి ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యసాధన దిశగా వెళుతోందని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా అమరావతిలో 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరంలోనే 20 వేల కి.మీ. మేర రహదారులు మరమ్మతులు చేయించామన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 5 లక్షల కుటుంబాలకు వంద రోజుల పనిదినాలు కల్పించామని తెలిపారు. ఒకేసారి 13వేల 326 గ్రామసభలు నిర్వహించి రికార్డు సృష్టించామని ఉప ముఖ్యమంత్రి వివరించారు.

---------------------------

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో మూడేళ్లలో వికసిత్ ఆంధ్ర లక్ష్యాలు సాధిస్తామని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ఏడాది పాలన సందర్భంగా అమరావతిలో నిర్వహిస్తున్న 'సుపరిపాలన–తొలి అడుగు' సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎన్డీయే ప్రభుత్వం దేశంలోని 50 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ సేవలందిస్తోందని వివరిస్తూ..

...వాయిస్ ..20 సెకన్లు

---------------------------

తెలంగాణాలో మౌలిక సదుపాయాల వృద్ధితో పాటు మహిళలు, రైతులు, యువకుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించిందని సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తెలంగాణా రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం సమావేశ వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాత్రికేయులకు వివరిస్తూ...

...వాయిస్.. 29 సెకన్లు

---------------------------

మహాత్మా జ్యోతిబా పూలే జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణి చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. 13 ఉమ్మడి జిల్లాల్లో డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ పోస్టులు కూడా భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవిత అధ్యక్షతన మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యా సంస్థల సొసైటీ బోర్డు ఆఫ్ గవర్నెన్స్ సమావేశం నిన్న జరిగింది. ఈ సమావేశంలో ఆర్థిక, ఆర్థికేతర సంబంధమైన 36 అంశాలపై చర్చించి, కీలక నిర్ణయాలు తీసుకున్నారని అధికారులు తెలిపారు.

---------------------------

రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజుల్లోనే........ 9వేల కోట్ల రూపాయల రైతుభరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. హైదరాబాద్‌లోని సచివాలయం ఎదుట ఈరోజు రైతుభరోసా విజయోత్సవ సభ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. విజయోత్సవ సభ ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. సభ నుంచి రైతు నేస్తం కేంద్రాల్లోని రైతులతో... ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దృశ్య మాధ్యమం ద్వారా మాట్లాడతారని మంత్రి వెల్లడించారు.

---------------------------

దేశంలో జూన్ 25, 1975న, అప్పటి ప్రధానమంత్రి అత్యవసర పరిస్థితిని విధించిన నేపథ్యంలో భారత ప్రభుత్వం ఆ తేదిని 'సంవిధాన్ హత్య దివస్' –రాజ్యాంగ హత్య దినంగా పాటిస్తోంది. 1975 అత్యవసర పరిస్థితిని ఎదుర్కొన్న వారందరిని స్మరించుకుంటూ, ప్రతి భారతీయుడిలో వ్యక్తిగత స్వేచ్ఛ, ప్రజాస్వామ్య రక్షణపై అవగాహన కల్పిస్తుంది. హింసను ఎదుర్కొన్నప్పటికీ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి పోరాడిన లక్షలాది మంది స్ఫూర్తిని గౌరవించడమే 'సంవిధాన్ హత్య దివస్ నిర్వహణలోని ముఖ్య ఉద్దేశం.

---------------------------

జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవం కోసం కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ఈ నెల 29న నిజామాబాద్ జిల్లాకు వస్తున్నారని పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ తెలిపారు. నిజామాబాద్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవం చారిత్రాత్మక రోజుగా మారనుందని తెలియజేస్తూ...

...వాయిస్.. 31 సెకన్లు

----------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రస్తుత వాతావరణ పరిస్థితి గురించి అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి ఎమ్. వెంకటరావు ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగానికి వివరిస్తూ..

వాయిస్...29 సెకన్లు

కాగా తెలంగాణలో రాగల రెండురోజులు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో వర్షాలు పడుతాయని చెప్పింది. భద్రాద్రి, మహబూబాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

----------------------------

లీడ్స్ వేదికగా జరుగుతోన్న తొలి టెస్టులో ఇంగ్లాండ్‌కు టీమ్ఇండియా 371 పరుగులను లక్ష్యంగా నిర్దేశించింది. భారత ఆటగాళ్లు కేఎల్ రాహుల్ 137, రిషభ్ పంత్ 118 పరుగులతో సెంచరీలు చేయగా... దీంతో రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 364 పరుగులకు ఆలౌటైంది. లక్ష్య ఛేదనకు దిగిన ఇంగ్లాండ్ నాలుగో రోజు ఆట ముగిసేసమయానికి 21/0 స్కోరుతో నిలిచింది.

======================